కథ

# గుణపాఠం

## గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి

**కాలుష్యమెరుగని ఆ పల్లె వాతావరణంలో చల్లగాలుల ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తూ, వాటినందుకుంటూ ముందుకు సాగుతున్నాడు.**

ఎదురుగా ఒక అందమైన అమ్మాయి కన్పించ గానే మూణ్ణెల్ల క్రితం జరిగిన సంఘటన అతనికి గుర్తొచ్చింది. ఓరోజు బంధువుల ఇంట్లో పెళ్ళి కని చెప్పి అందరూ రెండ్రోజులు ముందుగానే పట్నానికి వెళ్ళారు. పెళ్ళి రోజున తాను వస్తా నని చెప్పి అతడు ఇంట్లోనే వుండిపోయాడు. తాను పెళ్ళికి బయలుదేరే రోజున తన ఇంటికి ఒక యువతి వచ్చింది. ఆమెను చూడగానే కన్ను రెప్పలు వాలడం మర్చిపోయాయి. అలాగే చూస్తూండిపోయాడు.

"నమస్కారమయ్య గారూ!" అంటూ ఆమె చేతులు జోడిస్తూ అనగానే ఈలోకంలోకి వచ్చాడు.

"నా పేరు పంకజం అండి. మీ దగ్గర పని చేసే పాలేరు కామేశం భార్యనండి" వినయంగా చెప్పింది.

ఆమె అందం కలిగించిన ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ, తన తడబాటుని కప్పిపుచ్చు కుంటూ–

"ఓహో అలాగా! నేను నిన్నెప్పుడూ చూడలేదే!" అన్నాడు.

"నేనింట్లోనే వుంటానండి".

"సరే చెప్పు వచ్చిన పనేమిటో!".

"మీ పాలేరు ఈ మధ్య రాత్రుళ్ళు ఇంటికి సరిగ్గా రావడం లేదండి. నాకు తగని బెంగగా వుందండి. రెండు రోజుల్నుంచి అయిపు లేదు. ఎక్కడికెళ్ళాడో ఏమో! వాణ్ణి కాస్త మందలించి మీరే బుద్ధి చెప్పాలి బాబూ!" అంది నోటికి కొంగు అడ్డు పెట్టుకుని దుఃఖాన్ని ఆపుకుంటూ.

"అలాగా! ఆ వెధవ ఏం రాచకార్యాలు చేస్తు న్నాడబ్బా ? నాక్కూడా కన్పించడం లేదు. కొత్తగా పెళ్ళయింది కదా! రావట్లేదేమోనని సరి పెట్టుకున్నాను. నేను బుద్ధి చెబుతా నీవెళ్ళిరా" అన్నాడు.

మళ్ళీ ఏదో గుర్తొచ్చినవాడిలా ఆగి "నీ పేరేమిటన్నావ్ మర్చిపోయా!" అన్నాడు.

"పంకజం అండి" అంది తన భర్తని వెధవ అన్నందుకు వచ్చిన కోపాన్ని దిగమింగుకుంటూ.

"చూడు పంకజం! నా అండ నీకెప్పుడూ వుంటుంది. పగలైనా, రాత్రైనా ఎప్పుడైనా వుంటుంది" అంటూ శ్లేషగా మాట్లాడ్తూ ఆమె భుజంపై చేయి వేశాడు.

అతడి దుర్బుద్ధిని గ్రహించిన పంకజం చేయి విడిపించుకోవడానికి చిన్నగా కిందికి వంగి–

"వస్తానయ్యా" అంటూ దండం పెట్టి, గండం గడిచినందుకు వూపిరి పీలుస్తూ చర చరా వెళ్ళి పోయింది అక్కడి నుంచి.

ఎవరో తన భుజాన్ని ఢీకొనే సరికి ఆ అందమైన అమ్మాయిపై నుంచి చూపుల్ని, ఆలోచనల్నుంచి మనసుని మరల్చి ఎవరా అని చిరాగ్గా చూస్తూ–

"ఏరా కళ్ళు నెత్తికెక్కాయా?" వాడిపై కసు రుకున్నాడు మునసబు.

"పొరపాటుగా తగిలానయ్యా" అంటూ అతడు వంగి దణ్ణం పెట్టాడు.

"అరె యాదయ్యా నువ్వా!" అన్నాడు మునసబు.

"అవునండి మునసబు గారూ! డ్రైవరు రాజయ్య పేపర్ తెస్తే అది చదువుకుంటూ వస్తా చూడక మిమ్మల్ని ఢీకొన్నానయ్యా! నన్ను క్షమించండయ్యా" వినయంగా అన్నాడు యాదయ్య.

యాదయ్యే ఆ వూళ్ళో ఎక్కువ చదువుకు న్నాడు. అతడు చదువుకుంది ఏడవ తరగతే. ప్రతి రోజూ సాయంత్రం పట్నం నుంచి వచ్చే డొక్కుబస్సు కోసం యాదయ్య కళ్ళు కాయలు కాచేలా చూస్తాడు. బస్సు రాగానే డ్రైవర్ రాజయ్య యాదయ్యకి పేపరందిస్తాడు. యాదయ్య పేపర్లోని విశేషాలను కాఫీకొట్టు దగ్గర చేరిన జనాలకు విన్పిస్తాడు.

"ఏంటోయ్ పేపర్లో విశేషాలూ!" వ్యంగ్యంగా అడిగాడు మునసబు యాదయ్యని.

"ఏముందండి! బడ్జెట్ దెబ్బకి మూర్ఛపో యారందరూ. రైతులకు సబ్సిడీలు తీసేశారు" అన్నాడు.

మునసబు ఆ గొడవ తనకేమీ పట్టనట్టు–

"అది సరే గాని కొత్త విషయాలేమిటోయ్!" కుతూహలంగా అడిగాడు మునసబు.

ఆయన ధోరణి అర్థం కాని యాదయ్య–

"ఏముందండి! ఏలేవోళ్ళ జల్సాలకి డబ్బు సరిపోదు కామోసు! పేద జనం వీపుపై విమానం మోత మోగిస్తున్నారు. పేదరికా నికి బదులు పేదల్నే నిర్మూలించేటట్టున్నారు. దిగేవాటికి దిక్కు లేదు. ఎక్కేవాటికి అదుపు లేదు. ధరల తతంగం ఇది. పుట్టేవాడికి చోటు లేదు. పుట్టిన వాడికి శాంతి లేదు. ఇది జీవన పోరాటం. దినదిన గండం నూరేళ్ళాయుస్సు" అంటూ చెప్పుకుపోతున్నాడు యాదయ్య తన సహజ ధోరణిలో.

వాడి ఉపోద్ఘాతానికి విసుక్కున్న మునసబు–

"ఊరి బయట ఏం జరిగితే మనకెందుకు? ముందు ఊళ్ళో విశేషాలేమిటో చెబుదూ!" అన్నాడు.

యాదయ్య అయోమయంగా చూశాడు.

"నంగనాచిలా చూడకు. మీ ఇంటి పక్క జరిగే విశేషాలు చెప్పకుండా రోజూ వుండే ఆ గొడవ ఎందుకురా?" అన్నాడు మునసబు.

"ఇంటి పక్క విశేషాలేమిటండి?" అన్నాడు యాదయ్య మరింత అయోమయానికి లోన వుతూ.

"తెలియనట్టు నటించబాకు. మీ పక్కింటి పంకజం రాసలీలలు కాస్త చెప్పు వింటా" అన్నాడు.

యాదయ్య ఆవేశంతో వూగిపోతూ–

"ఇల్లు కాలి ఒకడేడుస్తుంటే చుట్ట కాల్చుకుం దామని మరొకడు చూశాడట! బాగుందండీ మీ వరస!" అన్నాడు యాదయ్య కోపంగా.

"అంతే లేవోయ్! తమకు దక్కిన దాన్ని, మరొకరితో పంచుకునే పాండవుల అంశలో పుట్టినవాడివని అడిగాను. ఇంత దానికే అలా రెచ్చిపోతే ఎలా?" చురక అంటించాడు మునసబు.



"ఎందుకండీ ఈ వయసులో మీకీ పాడు బుద్ధి? పంకజం నిప్పు లాంటిది. మొగుడు చేస్తున్న నిర్లక్ష్యానికి కుమిలిపోతూ కూర్చోకుండా తన కాళ్ళ మీద తాను నిలబడే ప్రయత్నం చేస్తోంది. ఆమె గురించి మరొక్క మాట మాట్లాడినా మీకు గౌరవం దక్కదు" హెచ్చరింపు ధోరణిలో చెప్పాడు యాదయ్య.

మునసబు ఉడుక్కుంటూ 'పీడి రంకు తెలిసి పోయిందని బొంకుతున్నాడు వెధవ! ఈ మునసబు సత్తా ఏంటో చూపిస్తా!' అని గొణుక్కుంటూ వాళ్ళిద్దరికీ తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకుని, అక్కణ్ణుంచి ముందుకు కదిలాడు మునసబు.

*** *** ***

"పంకజం! పంకజం! పేపరొచ్చింది. త్వరగా రా!" పిలిచాడు యాదయ్య. ఆరోజు పేపర్లోని విశేషాలను ఆమెకు వినిపించాక మునసబుకీ, తనకీ మధ్య జరిగిన సంభాషణను చెప్పాడు యాదయ్య.

కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతుండగా పంకజం–

"పోన్లే యాదయ్యా! వాడి పాపం పండే రోజు రాకపోదు. మనం చేస్తున్నది మంచి పనే! చదువు రానివాళ్ళకు రాత్రి బడి పెట్టి అక్షరాలు నేర్పుతున్నాం. ఎవరేమన్నా నీవు పట్టించుకోవద్దు. రాత్రి మనోళ్ళని వెంటబెట్టుకుని మా ఇంటికొచ్చెయ్! వాళ్ళకీ విషయం తెలిస్తే మళ్ళీ చదువుకోవడానికి రారు. మునసబుకి జడిసి మధ్యలోనే మానేస్తారు. కామేశం విషయం నాకొదిలెయ్! లేను చూసుకుంటాను" అంది. యాదయ్య భారంగా నిట్టూర్చి వెళ్ళిపోయాడు.

*** *** ***

రాత్రయ్యింది. వీధి అరుగుమీద కుర్చున్నాడు మునసబు. ఇంతలో వీధి చివరి నుంచి ఈల వేసుకుంటూ హుషారుగా వస్తున్న కామేశం కన్పించాడు. వాణ్ణి దగ్గరికి రానిచ్చి–

"ఏంట్రా కామేశం! బలాదూర్ తిరిగి వస్తున్నావా! ఎక్కడ చచ్చావ్! ఇంత సేపూ! ఇంటికి కూడా వెళ్ళడం లేదట! ఏం చేస్తున్నావేంటి?" అడిగాడు మునసబు.

"అది కాదయ్యా నాకు సినిమా పిచ్చి అని మీకు తెలుసు కదా. అందుకని కొత్త సినిమా వస్తే రాత్రి ఆటకు వెళ్ళాను టౌనుకి. టికెట్లు దొరకలా! ఆడికి రెండు కోసులు నడిస్తే మా బాబయ్య వుండే పెద్ద వూరుంది. ఆడికెళ్ళి సినిమా జూసినా. వాళ్ళు వుండమంటే వున్నా. అందుకే రెండ్రోజులు కనపడ లేదయ్యా" అతి వినయం నటిస్తూ చెప్పాడు కామేశం.

"ఏం సినిమారా?"

"అందని స్వర్గం! అండయ్యా".

"నిన్ను చూస్తే జాలేస్తుందిరా! నిజంగా నువ్విటు టౌన్లో స్వర్గం చూసుకోవడానికి వెడుతుంటే ఇక్కడి నీ స్వర్గం చేయి దాటి పోతోంది"అన్నాడు.

వాడికి ఏమీ అర్థం కాలేదు.

"మీరేదో దాస్తున్నారయ్యా! నాకు అర్థం కావట్లేదు. కాస్త చెప్పండయ్యా!"

"సాయంకాలం వివరంగా చెబుతాలేరా! వెళ్ళి పని చూసుకో" అన్నాడు.

వాడికి అనుమానం రెట్టింపై మునసబు కాళ్ళపై వాలిపోతూ–

"మీరిప్పుడే చెప్పాలయ్యా! మీ కాళ్ళు పట్టుకుంటాను" అన్నాడు.

కథ రసకందాయకంలో పడుతున్నందుకు మునసబు లోలోపల సంతోషిస్తూ–

"చెబుతాను గానీ విన్నాక తొందర పడకూడదు మరి!" అన్నాడు.

"ఏం లేదురా కామేశం నువ్వేమో సినిమాల మోజులో పడి ఇంటికి కూడా వెళ్ళకుండా



## దర్శకుడవుతున్న సన్నీడియోల్

బేరాల్లేక ఖాళీ ఉండేసరికి డింపుల్ కపాడియా ఇచ్చిన కొవ్వొత్తుల వ్యాపారం డబ్బుతో 'దిల్లగీ' అనే సినిమాని స్వంతంగా మొదలెట్టాడు సన్నీడియోల్. ఇందులో తమ్ముడు బాబీ డియోల్‌నీ, రంగీలా సెక్సీ క్వీన్ ఊర్మిళనీ పెట్టుకున్నాడు. ఈ పాత్రకి ముందుగా కరిష్మాని అనుకున్నాడు గానీ ఇతని మీద నమ్మకం లేక కొంతా, ఇతని షరతులకి తలవంచలేక కొంతా కరిష్మా చేయనందట.

తిరుగుతుంటే ఇక్కడ నీ పెళ్ళాం మరొకరి మోజులో పడింది అదీ విషయం" అన్నాడు చాలా జాగ్రత్తగా.

కామేశానికి ఆవేశం పొంగింది.

"చెప్పండెవడో! ఇప్పుడే వెళ్ళి నరికేస్తా ఆడిని" అంటూ వూగిపోతున్నాడు కామేశం.

మునసబు వాణ్ణి సముదాయిస్తున్నట్టు నటిస్తూ

"ఇదిగో తొందర పడుతున్నావు. చాటుమాటుగా సాగుతున్న వ్యవహారాన్ని రచ్చకీడ్చి అనవసరంగా అల్లరిపాలు కాకు. పక్క వూళ్ళో కొత్త సినిమా వచ్చిందట వెళ్ళి చూడు" అంటూ వాణ్ణి మరింత రెచ్చగొట్టాడు.

"ఎవరు వాడి పేరు చెప్పండయ్యా! నేను తట్టుకోలేకపోతున్నాను" అన్నాడు.

"వాడేరా! మీ పక్కింటి యాదిగాడు. రాత్రి పొద్దు పోయాక నీ ఇంట్లోంచి బయటకు రావడం నేను అటుగా వస్తుంటే నాకంట పడింది. ఏమిటా అని ఆరా తీస్తే వాడొక్కడే కాదు. వాడితో పాటు రాములు గాడు, రంగడు, మల్లయ్య గాడు..ఇంకా" అంటూ చెప్పబోతున్నాడు.

"వద్దయ్యా! ఇంక చెప్పొద్దు. ఇప్పుడే వెళ్ళి వాళ్ళ బాగోతాన్ని బయట పెడతాను" అంటూ ఇంట్లో కెళ్ళి వేట కొడవలి పట్టుకుని పళ్ళు కొరుకుతూ ముందుకెళ్ళ బోతున్నాడు.

మునసబు వాడిని ఆపి "ఒరే వెధవా! కాస్త తగ్గు. ఇప్పుడెళితే నీకెలా తెలుస్తుందిరా దాని గుట్టు. కాసేపాగి వెళ్ళు వెండి తెరపై చూడొచ్చు" అంటూ ఆజ్యం పోశాడు.

పీకలదాకా తాగిన కామేశం కాసేపు సారా కొట్టు దగ్గరే కూర్చుని తర్వాత బయలుదేరాడు. కాళ్ళు తడబడుతున్నాయి. మనిషి తూలుతున్నాడు. తన ఇంటికెళ్ళి బయట నిల్చుని–

"ఒసే పంకజం..పంకజం..వినపట్టల్లే!బయటికి రావే! లం... ఎవరితో కులుకుతున్నావే! రంకుముం..రావే బయటికి! ఆ యాది గాడిని కూడా బయటికి తీసుకురావే! రా బయటికి..అంటూ అరుస్తున్నాడు.

ఉలుకూ పలుకూ లేకపోయే సరికి దొడ్డి దారి వైపు నడిచాడు. పంకజం నవ్వే కాదు, చాలామంది నవ్వులు వినిపిస్తున్నాయి.

'మునసబు గారు చెప్పింది నూటికి నూరుపాళ్ళు నిజం. ఎంత మోసం! నన్ను అమాయకుణ్ణి చేసి ఆడిస్తోంది' అనుకున్నాడు. తనవెవరూ పట్టించుకోలేదన్న కోపంతో, వూగిపోతూ ఇంట్లోకి ప్రవేశించాడు. "ఒరే యాదిగా" అంటూ వేట కొడవలితో దూసుకొస్తున్న కామేశాన్ని అక్కడ అక్షరాలు నేర్చుకుంటున్న పదిమంది గట్టిగా పట్టి ఆపారు.

'ఒరే కామేశం! ఒక్క నిమిషం ఆగరా! మేం చెప్పేది విను. ఆ తర్వాత నీవు ఏం చేస్తావో మాకు అనవసరం. పంకజం, యాదయ్యా ఇక్కడి జనానికి అక్షరాలు నేర్పుతున్నారు. రాత్రి బడి పెట్టి మనాళ్ళందర్నీ తెలివిగా బతకమని చెబుతున్నారు. వాళ్ళు చేసిన తప్పేమీ లేదు. పంకజం దేవతరా! అదీ కొంచెం చదువుకుంది కాబట్టి మాకు నాలుగు అక్షరాలు చెబుతోంది. అయినా నీకు కొత్తగా పెళ్ళయింది కదా! ఇల్లు పట్టకుండా తిరుగుతున్నావు. బుద్ధుందారా నీకు" అంటూ వీరిగాడు ఛెడామడా దులిపేశాడు.

"మీ గుట్టు బయట పడిందని కట్టు కథలు చెప్పకండి! పక్కకు తప్పుకోండి. దాన్నిక్కడే నరికేయాలి" అంటూ కామేశం పూనకం వచ్చినట్టుగా వూగిపోతున్నాడు.


పంకజానికి అంతా అడ్డుగా నిలిచారు.

అంతవరకూ మౌనం వహించిన పంకజం ముందుకొచ్చి–

"చంపెయ్యరా! నన్ను చంపెయ్యి! కానీ చంపే ముందు నేను చెప్పే మాట విని చంపు. లేకపోతే ఆ తర్వాత బాధపడతావు. నాకు తెలిసిన నాలుగు అక్షరం ముక్కలు చెప్పి ఈ గూడెం జనాన్ని ఆ మునసబు ఘోరాల్నుంచి కొంచెమైనా రక్షించవచ్చని ఆశ పడ్డాను. నీవు కూడా మునసబు మాయలో వున్నావు. నువ్వు రెండు రోజులు ఇంటికి రాకపోతే నీకోసం మునసబు ఇంటికి ఎళ్ళానురా! వాడు నా భుజం మీద చేయి వేసి అదో రకంగా మాట్లాడాడు. ఒక్క దాన్ని ఏమీ చేయలేక

## అక్షయ్ కుమార్ ఫోజు

విడుదలైన సినిమాలన్నీ వరసపెట్టి చీదేస్తున్నా కుర్ర పిల్లల్ని వెంటేసుకుని వూర్ల చుట్టూ తిరగడం మాత్రం మానలేదు అక్షయ్ కుమార్. ఇలా నా వెంట పడి వస్తున్నారంటే మిగిలిన వాళ్ళలో లేని ఆకర్షణేదో నాలో వుందనే కదా? అందుకే తిప్పుతున్నాను. అయినా ప్రస్తుతానికి రెండేళ్ళ వరకూ శిల్పాశెట్టితో పెళ్ళి వాయిదా వేశాను కాబట్టి నో ప్రాబ్లమ్ అంటున్నాడు పోజుగా.



అక్కడ వుండలేక పరుగున వచ్చాను. ఏనాటికైనా మనోళ్ళని మునసబు కోరల నుంచి కాపాడాలన్పించింది. అందుకే యాదయ్యతో కలిసి ఈళ్ళందర్నీ పిలిచి అక్షరాలు నేర్పుతున్నాను. అంతే మామా! అంతకంటే నాకేమీ తెలవదు" అంటూ ఏడుస్తోంది పంకజం.

కామేశం మత్తు దెబ్బకి దిగపోయింది పంకజం మాటలకి. పంకజాన్ని కావలించుకుని చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. వాడిని ఓదార్చడం ఇప్పుడు పంకజం వంతయింది.

కామేశం చెవిలో ఏదో చెప్పాడు యాదయ్య. ఇద్దరూ కలిసి ఊళ్ళోకి బయల్దేరడాన్ని చూసిన పంకజం జరగబోయే ఉపద్రవాన్ని పసిగట్టి మిగతావాళ్ళందర్నీ తీసుకుని వేరే దారిలో మునసబు ఇంటికి వెళ్ళింది. మునసబుకి బుద్ధి చెబుదామన్న ఉద్దేశం పంకజానికి వుంది కాని వీళ్ళు వెళ్ళి అతడిని చంపేస్తారని భయపడింది. ఆమె కోరుకుంది అతణ్ణి హతమార్చడం కాదు.


అప్పటికే యాదయ్యా, కామేశం మునసబు ఇంటికి చేరారు.

"ఒరేయ్ బయటికి రారా దమ్ముంటే" అంటూ అరుస్తున్నారు. జనం గుమికూడారు ఈ గొడవ చూసి.

కామేశం, యాదయ్యా ఒకటి కావడం చూసి మునసబు తనకు జరగబోయే ప్రమాదాన్ని పసిగట్టాడు. ఇంతలో పంకజం అక్కడికి వచ్చింది. ఇక లాభం లేదనుకున్న మునసబు బయటికొచ్చి పంకజం కాళ్ళ మీద పడి క్షమాపణ వేడాడు. పంకజం అతణ్ణి క్షమించి "ఇకపై ఇలాంటి వేషాలేసినట్టు తెలిసిందో వీళ్ళే నీ అంతు చూస్తారు" అని జనం వంక చూపించి ముందుకు నడిచింది.

### తెగించిన రవీనా టాండన్

ఎంత సేపూ మమ్మల్ని సెక్సీగా చూపించడానికీ, అవీ ఇవీ చూపించి కుర్రకారుకి నిద్ర లేకుండా చేస్తున్నామనీ అంటారు గానీ, నచ్చిగా మాట్లాడాల్సి వస్తే సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ లాంటి హీరోలని గుర్తు చేసుకుంటూ సెక్స్‌లో ఆనందాన్ని పొందే ఆడవాళ్ళు కొన్ని లక్షల మంది వుండి వుంటారు తెలుసా? అయినా నన్నడిగితే అదేం తప్పు కాదు కూడా అంటోంది రవీనా టాండన్.



---

# విన్నపాలు

ఆగాగు మరీ విషమించే ముందు ఏదో ఒక మిష మీద తీరా ఓ నిముషం వెనక్కి దొర్లు దుఃఖపు దగ్గుతెర తెల్లార్లావునన్నా తెర తీయదా అది క్షమించేసాక ప్రపంచం మీద ఓ ఉమ్మి ఎంత ఉల్లాసకరమో గుణాంకాలన్నీ గుణ విశేషాలతో విశ్లేషించుకొన్నాక కళ్ళకెంత కుళ్ళో నిను వీడినందుకు నీలోంచి దూకి నిదానంగా నీ గొంతునంత సేపూ నులిమినాక ఆ ప్రధానమైన ఊపిరి ఉలిపిరిని కాసింత ఆవుకున్నావనుకో ఇక చూసుకో వేకువ కోడై కూస్తుంది కోయిల గొంతులో ఓ వైతాళిక స్వరంలో ఇంతకీ ఉరిపోసుకుంటే ఏమౌస్తుంది చెప్పు విలానవు ఈ ప్రపంచం కొంచెం ఉషారయి నేముందే చెప్పాను కానీ నీ చేతి నొప్పి తప్పితే ఉరితాడుని నీ అంతట నువ్వే పేనుకోవటం తప్పితే వికటించిన కటి లోపల తొలి పాప పిలుపు తప్పితే మహా అయితే ఓ విద్యున్మరణ క్షణంలో అవజ్ఞ క్షణ కణజాలాలు జలాజయి సాగొరపొట్టలో పైకి తేలటం తప్ప నీలి నీటిలో నిదానంగా తేలుతూన్న పసి శిశువుల పక్కనే నువ్వు నీడలా వేలాడుతూ మృత్యు పాశాన్ని అనునిత్యం కుంచించుకుంటూ జీవాన్నించి వంచించుకుంటూ తప్పితే

—'మో'

---